జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కొసం
ఖమ్మం
మంగళవారం 18-6-2024
పేజీలు :8





# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చింది కాంగ్రెస్సే,ఇచ్చేది కాంగ్రెస్సే

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**ఖమ్మం ప్రతినిధి జూన్ 17 ప్రజా జ్యోతి.:** రాష్ట్రంలోని జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందనీ, రాబోవు రోజుల్లోనూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంతో పాటు ఇండ్ల స్థలాలు ఇచ్చేది కూడా మా ప్రభుత్వమేనని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. దశాబ్దకాలంగా పెండిరగ్‌లో ఉన్న ఇండ్ల స్థలాలు, జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ సీఎంను కలిసి పలు సమస్యలపై వినతపత్రం సమర్పించారు. జర్నలిస్టుల సమస్యల సమస్యలను పరిష్కరించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందనీ, ప్రస్తుతం ఉన్న ప్రజాప్రభుత్వం ప్రజాపాలన అని రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందు వరుసలో ఉండాలని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధి సంక్షేమంలో ముందడుగు వేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో ఖమ్మంతో పాటు పలు జిల్లాల్లో గత ప్రభుత్వం కేవలం మాటలు చెప్పి జర్నలిస్టులను మోసం చేసిందని భట్టి విక్రమార్క విమర్శించారు. మాది మాటల ప్రభుత్వం  కాదనీ, జర్నలిస్టులకు అండగా నిలుస్తామని అన్నారు.

**డిమాండ్లపై వినతి పత్రం అందజేత..**

ఖమ్మం జిల్లాలో జర్నలిస్టుల సమస్యలపై టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పలు సమస్యలపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు వినతి పత్రం సమర్పించారు. ప్రధానంగా జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను అనేక సంవత్సరాల నుండి చేసిన పోరాటాల ఫలితంగా గత ముగ్గురు ముఖ్యమంత్రుల సాక్షిగా నాటి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం జిల్లా జర్నలిస్టులకి వెంటనే ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని ఆదేశాలు ఇప్పటం జరిగిందని వినతిపత్రం పేర్కొన్నారు. ఈ మేరకు 26.05. 2023న జి.ఓ నెం. 147 ప్రకారం 23 ఏకరాల రెండు కుంటల భూమి. జర్నలిస్టులకు కేటాయిస్తూ జి.ఓ జారీ చేశారు. ఇందులో 8 ఎకరాల రెండు కుంటల భూమికి అధిక రేట్లు ఉన్నందున ప్రత్యామ్నాయ భూమిని కేటాయించాలి. జర్నలిస్టులందరికి 23 ఏకరాల ఇండ్ల స్థలాలుగా ఎకరాల భూమి ఇండ్ల స్థలాలుగా పంపిణి చేయాలి. 14 ఏకరాలు మాత్రమే కేటాయిస్తాము. మిగిలిన భూమిని తరువాత ఇస్తాం అని జర్నలిస్టులను మోసగించే పనిని అధికారులు చేస్తున్నారు. ఈ విధానాన్ని విరమించు కోవాలని అధికారులని వినతిపత్రంలో పేర్కొన్నారు. 2024 వరకు ఉన్న అర్హులు అయిన జర్నిలిస్టులు అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలాని కోరుతున్నాము. అక్రిడిటేషన్ గడువు ఈ నెల చివరితో ముగుస్తున్నందున, కార్డులను రెన్యువల్ చేయాలని కోరుతున్నాము. లేదా కోత్త కార్డులు ఇవ్వాలి. జర్నిలిస్టుల బస్ పాసులను రెనువల్ చేయాలి. హెల్త్ కార్డులను పునరిద్దరించాలనీ, రైల్వే పాసులు పునరుద్దరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డు ఉన్న ప్రతీ జర్నలిస్టుకు రాష్ట్ర వ్యాప్తంగా బస్ పాస్లో 1/3 రాయితిని వర్తివంచేయాలని కోరారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం సమర్పించిన వారిలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, డిప్యూటీ సెక్రెటరీ మందటి వెంకటరమణ, జిల్లా ఉపాధ్యక్షులు రామిశెట్టి విజేత, వనం నాగయ్య, మందుల ఉపేందర్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్, టెంజూ పట్టణ అధ్యక్షులు యలమందల జగదీష్, జిల్లా నాయకులు కొరకొప్పుల రాంబాబు, ముత్యాల కోటేశ్వరరావు, బిక్కి గోపి, టీఎస్ చక్రవర్తి, వెంకటకృష్ణ, తోట గణేష్, సంతోష్, పిన్ని సత్యనారాయణ, ఈశ్వరి, వెంకటరెడ్డి, ఉత్కంఠం శ్రీనివాస్, పానకాల రావు తదితరులు పాల్గొన్నారు.

# నీట్, పై స్పందించాని ప్రధాని మోదీ దిష్టి బొమ్మ ను దగ్ధం చేసిన పి. డి. ఎస్. యూ ఖమ్మం జిల్లా కమిటీ

౧-పరీక్షా  పై చర్చ నిర్వహించే మోదీ నీట్ అవకతవకలపై సమాధానమివ్వాలి
౧-లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడినా పట్టించుకోని కేంద్రం
౧-పి. డి. ఎస్. యూ ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు  లక్ష్మణ్, వెంకటేష్.



**ఖమ్మం టౌన్ జూన్ 17 ప్రజా జ్యోతి. :** ఎంబీబీఎస్, ఇతర వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహిం చిన నీట్-యూజీ ఎంట్రన్స్ లో అవకతవ కలు జరిగాయన్న ఆరోపణలకు సంబంధించి దేశవ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో నెలకొన్న అనుమానాలను ఉన్న దేశ ప్రధాని మోదీ స్పందించక పోవడన్ని నిరసిస్తూ ప్రగతి శీల  ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి. డి. ఎస్. యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను స్థానిక కొత్త   మున్సిపలిటి నందు దగ్ధం చేయడం జరిగిందని పి. డి. ఎస్. యూ ఖమ్మం జిల్లా ,అధ్యక్ష. ప్రధాన కార్యదర్శులు  లక్ష్మణ్, వెంకటేష్ అన్నారు.  బిహార్ లో రూ.30 లక్షలకు నీట్ ప్రశ్నపత్రాలు విక్రయించారని, ఈ వ్యవహారంలో అరెస్టులు జరుగుతున్నాయని వార్తలు వస్తున్నప్పటికీ కేంద్రం నరేంద్ర మోడీ ప్రభుత్వం నిమ్మ కు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని నరేంద్ర మోడీ ప్రభుత్వం పై వారు మండి పడ్డారు.   నిట్ పరీక్ష ఫలితాలలో 67 మందికి మొదటి ర్యాంకు ఎలా? నీట్ పరీక్షలో గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏకం గా 67 మందికి మొదటి ర్యాంకులు రావడం ఎన్నో అనుమానాలకు తావిస్తోందన్నారు. ఒకే సెంటర్ నుంచి పరీక్ష రాసిన 8 మంది విద్యార్థు లు 720 మార్కులు సాధించడం చూస్తే.. బీజేపీ హయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో అర్థమ వుతోందన్నారు. ఫలితాలను 10 రోజులు ముందుకు జరిపి సరిగ్గా ఎన్నికల ఫలితాల రోజే ప్రకటించడం కూడా అనేక సందేహాలకు తావిచ్చిందన్నారు. ఇప్పటికైనా నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలన్నారు అలాగే మానిటరింగ్ చేయడంలో విఫలం చెందిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు, విద్యార్థులు సంజాయిషీ చెప్పాలని కేంద్రం ప్రభుత్వన్ని డీమాండ్ చేశారు... నీట్ నిర్వహణంలో  వివాదాలు నిత్యం జరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యార్థులు కోరుతున్నట్లు నీట్ ఎగ్జాం ను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలని మరియు  కోచింగ్ సెంటర్లు పేరుతో, కన్సల్టెన్సీల పేరుతో పెపర్ లికేజీలు చేస్తున్న నీట్ కోచింగ్ సెంటర్ల అమనుమతులు రద్దు చేసి పేపర్ లీకేజీ కి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి నిట్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వన్ని  వారు డీమాండ్ చేశారు...   ఈ కార్యక్రమంలో పి. డి. ఎస్. యూ ఖమ్మం జిల్లా నాయకులు కరుణ్, కార్తీక్, మణికంత, విష్ణు, నరేందర్, లాల్ పాషా, రాకేష్, భూమిక,కావ్య, స్పందన, అఖిల, అనూష తదితరులు పాల్గొన్నారు.



# జూలై 7న మాదిగల ఆత్మగౌరవ కవాతుకు సిద్ధం కావాలి

**ఎంఎస్పి జిల్లా నాయకులు,మండల ఇంచార్జ్ నూకల నాగేశ్వరావు మాదిగ.**

**ముదిగొండ జూన్ 17(ప్రజా జ్యోతి) :** ఎమ్మార్పీఎస్ ఆవిర్భావించి 30 సంవత్సరాల సందర్భంగా జూలై 7న వరంగల్ కేంద్రంగా జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాతులో యువతి,యువకులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని మహాజన సోషలిస్ట్ పార్టీ(ఎంఎస్పి) జిల్లా నాయకులు,మండల ఇంచార్జ్ నూకల నాగేశ్వరావు మాదిగ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన ముదిగొండ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ముఖ్యకార్యకర్తల సమావేశం మండల నాయకులు పడిశాల నాగేశ్వరావు మాదిగ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈసమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. హలో మాదిగ చలో వరంగల్ అనే నినాదాన్ని ప్రతి గ్రామంలో ప్రతి మాదిగ పల్లెకు ప్రతి ఇంటికి తీసుకుపోవాలన్నారు.ప్రతి ఇంటి నుండి ప్రతి ఒక్కరూ వరంగల్ కు తరలి వెళ్లాలన్నారు.డ్రెస్ కోడ్ తెల్లచొక్కా,నల్లపాయింటు తప్పనిసరిగా వేసుకొని రావాలన్నారు.మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఏర్పడి,జూలై 7 నాటికి 30 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు నూతన కమిటీల నిర్మాణముతోపాటు,మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేసేందుకు ముదిగొండ మండలం నుంచి,ప్రతి గ్రామం నుండి అధికసంఖ్యలో కవాతుకు బయలుదేరే విధంగా గ్రామ నాయకులు బాధ్యత తీసుకోవాలన్నారు. 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వరంగల్ కేంద్రంగా మాదిగల ఆత్మగౌరవ కవాతు దేశమే,మాదిగల వైపు చూసే విధంగా మాదిగల



కవాతు జరుగుతుందని,ఈకవాతుకు ప్రతి మాదిగ బిడ్డమాదిగ,యువతమాదిగ,విద్యార్థి పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈసమావేశంలో ఎంఎస్పి మండల నాయకులు ఎల్. వీరభద్రం, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కట్టకూరి సురేష్ మాదిగ,య%శీ%డ్రాతి నాగరాజు మాదిగ, ఇరుకు రమేష్ మాదిగ,బొడ్డు అనిల్ మాదిగ, నారపొంగు కిరణ్ మాదిగ,అడపా నాగేంద్రబాబు మాదిగ,ఊటుకూరి లక్ష్మణ్ మాదిగ,నారపొంగు జాని మాదిగ,జొన్నలగడ్డ రవీంద్రబాబు మాదిగ, పడిశాల రాంబాబుమాదిగ తదితరులుద పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలపై ప్రజావాణి నిర్వహణ.

**ముదిగొండ జూన్ 17(ప్రజా జ్యోతి) :** మండలంలోని ముదిగొండ,పమ్మి విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో విద్యుత్ వినియోగదారుల సమస్యలపై ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏడి భీమ్ సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి సోమవారం విద్యుత్ శాఖ కార్యాలయంలలో నిర్వహించే ప్రజావాణిలో విద్యుత్ వినియోగదారుల సమస్యలపై ఫిర్యాదు చేస్తే పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన చెప్పారు. ఈఅవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. విద్యుత్ సమస్యపై ఫిర్యాదు. ముదిగొండ మండలంలోని మేడేపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ రైతులు యడవల్లి గ్రామ పంచాయతీ శివారి ధనియాలగూడెం ఫేస్ వ్యవసాయ భూముల వద్ద విద్యుత్ ట్రాన్స్ఫారం సమస్యపై సోమవారం ముదిగొండ విద్యుత్ కార్యాలయంలో ఏడి భీమ్ సింగ్ కు ఫిర్యాదు చేయగా ఏడి ఆదేశాల



మేరకు,ఏఈ మేకపోతుల శ్రీనివాసరావు స్పందించి విద్యుత్ మరమ్మత్తుల సమస్య పరిష్కారానికి కృషి చేశారు.

# ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు

**ఈద్గా, మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు.**

**కారేపల్లి,జూన్ 17, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలో బక్రీద్ పర్వదిన వేడుకలు ముస్లిం మైనారిటీ పెద్దల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఉదయం మసీదులు,ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.దైవ ప్రవక్త ఇబ్రహీం మహెూన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను జరుపుకున్నారు.ఈ సందర్భంగా జామే మసీద్ అధ్యక్షులు మునీరుద్దీన్ మాట్లాడుతూ..త్యాగ నిరతికి బక్రీద్ పండుగ నిదర్శనమని ధనిక,పేద అన్న తారతమ్యం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా మైనారిటీలందరూ భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ దాన గుణం,సేవాగుణం అలవర్చుకోవాలని తెలిపారు.పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, బంధుమిత్రులతో సంతోషంగా గడిపారు.బక్రీద్ విశిష్టతలో భాగమైన ఖుర్బానీని చుట్టుపక్కల వారికి దానంగా అందజేశారు.ఈ కార్యక్ర మంలో జామే మసీద్ ఉపాధ్యక్షులు షేక్ షఫీ,కార్యదర్శి ఎండి యాకుబ్ అలీ,కోశాధికారి సర్దార్,సలహాదారు శంషుద్దీన్ ,జానీ, ముస్లిం మత పెద్దలు ఎస్కే అబ్దుల్ మతిన్,తాజుద్దీన్,ఎండి అనీఫ్,బాబుమియా, మహమ్మద్ పాషా,అతిక్, ఫారుక్,ముబీన్,తోహిద్, ఇలియాస్,షబ్బీర్,షేక్ మజీద్ పాషా,అయూబ్, అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్లో ఉన్న పోడు భూములకు పట్టాలు అందించాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు: జాజిరి శ్రీనివాస్**



**పెనుబల్లి, జూన్ 17, (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండలం పార్థసారథి పురం గ్రామంలో సోమవారం పోడు సాగుదారుల సమావేశం వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిమట విశ్వనాథం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ పోడు సాగుదారులు అందరికీ ఐటీడీఏ ద్వారా బోర్లు కరెంటు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోడు భూములు పట్టాలు రాని వారికి త్వరగా మంజూరు చేయాలన్నారు. గిరిజనేతర పేదలు పోడు సాగులో ఉన్న వారందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. గతంలో గిరిజనుల పై పెట్టిన కేసును ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల ద్వారా పోడు భూములకు వెళ్లేందుకు రహదారులు నిర్మించాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతి రావు, సంఘం సభ్యులు పాయం రాములు, గుంజ దాసు, సాయం కన్నప్ప, గుంజా గోపాలకృష్ణ, మహేష్, నాగమణి, విజయలక్ష్మి, పద్మ, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు.



**ముదిగొండ జూన్ 17(ప్రజా జ్యోతి):** త్యాగానికి,సత్యానికి ప్రతీకైన బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు బక్రీద్ పండగ వేడుకలు సోమవారం మండలంలో వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ముదిగొండ ఈద్గాలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి,ఈద్ ముబారక్ అంటూ ఒకరినొకరు అలింగినం చేసుకొని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈకార్యక్రమంలో ముస్లిం సోదరులు, పెద్దలు,చిన్నారులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు.

**కారేపల్లి,జూన్ 17, ప్రజా జ్యోతి:** దైవాజ్ఞను అనుసరించి సమాజ హితంకోరి ప్రతీ మానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని జిల్లా మైనారిటీ నాయకులు ఎస్కే గౌస్ ఉద్దిన్ అన్నారు. సోమవారం బక్రీద్ పర్వదిన సందర్భంగా కారేపల్లి మండల ముస్లిం సోదరులకు శు భాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.త్యాగానికి,సహనానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను శాంతి సామరస్యాలు వెల్లివిరిసేలా భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం అభినందనీయమన్నారు.సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ దాన,సేవ గుణాన్ని అలవర్చుకోవాలని అన్నారు.దైవ ప్రవక్త త్యాగాని స్మరిస్తూ ధనిక పేద తేడా లేకుండా ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## మైనారిటీలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం.



కారేపల్లి, జూన్ 17, ప్రజా జ్యోతి: మైనారిటీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండి పెద్దపీట వేస్తోందని కారేపల్లి శ్రీ వెంకటేశ్వర దేవాలయ (సంత) చైర్మన్ అడ్డగోడ ఐలయ్య అన్నారు. కారేపల్లి మండల పరిధిలోని గుట్ట కింద గుంపు గ్రామపంచాయతీ గాజుల తండాలో మాజీ ఉప సర్పంచ్ ఉషా గౌస్ పాషా ఇంటిలో సోమవారం బక్రీద్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ త్యాగం, అంకిత భావం, విశ్వాసానికి ప్రతీక అని, స్వార్థం, అసూయ, రాగద్వేషాలు లేని త్యాగ నిరతిని వ్యాపింప జేయడమే బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశం అన్నారు. వైరా నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాందాస్ నాయకత్వంలో సింగరేణి మండలం దినదినాభివృద్ధి చెందుతుంది అన్నారు. ఈ సందర్భంగా పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకొని, సేమియా, మిఠాయిలు సేవించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉషా గౌస్ పాషా, మైనార్టీ నాయకులు గౌస్ పాషా, షబ్బీర్, మహమ్మద్ పాషా, సొసైటీ డైరెక్టర్ బాణోత్ హీరాలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21, 22 తేదీల్లో జరిగే సిపిఎం మండల స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

తిరుమలాయపాలెం, జూన్ 17, ప్రజా జ్యోతి :ఈనెల 21, 22 తేదీల్లో జరిగే సిపిఎం పార్టీ మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పిలుపునిచ్చారు తిరుమలాయపాలెం మండలం కేంద్రం లో సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు ఈ నెల 21, 22 తేదీల్లో జరుగుతున్నాయని వాటిని జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని పాపాయిగూడెం, వెదుళ్ల చెరువు, పిండిప్రోలు, తిప్పారెడ్డిగూడెం, హైదర్ సాయి పేట, అజ్మీర తండా జల్లేపల్లి, గోల్ తండా, మేడిదపల్లి, సుబ్లేడ్ హస్నాబాద్, కాకరవాయి మండలం లో విస్తృత ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ సిపిఎం పార్టీ కార్యకర్తలకు రాజకీయ సిద్ధాంత అవగాహన కల్పించడం కోసం ప్రజల్లో ఉద్యమాన్ని విస్తరించడం కోసం అవగాహన కల్పించే ఉద్దేశంతో రెండు రోజులపాటు మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు, ఈ యొక్క శిక్షణ తరగతుల్లో కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు రాజకీయ శిక్షణ తరగతుల్లో వర్తమాన రాజకీయాలు ను బోధించడం కోసం సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, సరళీకర విధానాలు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్, పార్టీ నిర్మాణం... బుగ్గ పెట్టి సరళ, ఎర్ర శ్రీనివాస్, కొమ్ము శ్రీను బోధిస్తారు కావున కార్యకర్తలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో తుళ్లూరు నాగేశ్వరరావు, రేపాకుల వెంకన్న, వెగనాటి వెంకట్రావు, సొంటి వెంకటేశ్వర్లు, పులకాని వెంకట నరసయ్య, నాగటి సురేష్, దాసరి మహేందర్, వశపొంగు వీరన్న, విజయ్ పాల్ రెడ్డి, బండారి సైదులు, మోర ఉపేందర్ రెడ్డి, మాచర్ల రాజశేఖర్, తంగెళ్ల రమేష్, బింగి రమేష్, అంగిరేకుల నరసయ్య, కొత్తపల్లి వెంకన్న, కోట ఉపేందర్ రెడ్డి, నెర్సుల వెంకటేష్, కొలిచలం స్వామి, వెంకన్న, దొడ్డ లింగస్వామి, దొండేటి నిర్మల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు గుండెపోటుతో మృతి

**నివాళులర్పించిన బిజెపి నాయకులు**

తిరుమలాయపాలెం, జూన్ 17, ప్రజా జ్యోతి : బిజెపి పార్టీ నాయకుడు గుండెపోటుతో అకాల మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన బోడపట్ల రామచంద్ర 40 ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. బిజెపి పార్టీ ఎదుగుదల కోసం అహర్నిశలు కృషి చేశాడు ఇటీవల జరిగిన అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో గ్రామాల్లో ఇంటింటి ప్రచార నిర్వహించి బిజెపి అభ్యర్థులకు అత్యధిక ఓట్లు వచ్చేందుకు కృషి చేశారు. మృతుడు రామచంద్ర కు భార్య కృష్ణవేణి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అందరితో ఎంతో స్నేహశీలుగా ఉంటూ అందరి మంచితనాన్ని సొంతం చేసుకున్నా డు నిరుపేద కుటుంబంలో పుట్టి కుటుంబ పోషణ కోసం శుభకార్యాలకు వంట పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు ఆయన అకాల మృతి చెందడం గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి రామచంద్ర మృతదేహంపై బిజెపి నాయకులు పుష్పగుచ్ఛ ఉంచి నివాళులర్పించారు నివాళు లర్పించిన వారిలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి నరేందర్, మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్, గుండా శ్రీనివాస్ రెడ్డి, మేక సంతోష్ రెడ్డి, దారమల్ల ఉపేందర్, నల్లగట్టు ఉపేందర్, టి యు డబ్ల్యు జే, ఐజేయు జిల్లా కార్యవర్గ సభ్యులు పప్పుల శ్రీనివాస రావు, బోడపట్ల సతీష్, మేకల నాగరాజు, గ్రామ మాజీ సర్పంచ్ అలస్యం నాగేశ్వరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి సోమనపల్లి వెంకన్న, మాజీ సర్పంచ్ కూసు అప్పారావు తదితరులు నివాళులర్పించారు.

## నారాయణ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలోఖమ్మంలో యుపిఎస్సి అవగాహన సదస్సు.

హాజరైన విద్యార్థులు ప్రముఖుల చే సూచనలు సలహాలు భక్తరామదాసు కళాక్షేత్రం ఖమ్మం యుపిఎస్సి సదస్సు సూచనలు చేయడానికి అంకితమైన విద్యావేత్తలు,మార్గదర్శకులకు సుసంపన్నమైన వాతావరణాన్ని పెంపొందించడానికి ప్రత్యేకంగా రూపొందించిన వర్క్షాప్, ఐఎఎస్ ప్రజా పరిపాలన, పాలనలో తన విశిష్ట వృత్తి జీవితం నుండి తన అమూల్యమైన అనుభవాలు, అంతర్దృష్టులను పంచుకున్నారు. ఆయన స్ఫూర్తిదాయకమైన ప్రయాణం, ఆచరణాత్మక సలహాలు హాజరైన వారి అవగాహన, యుపిఎస్సి తయారీ విధానానికి గణనీయమైన ప్రోత్సాహాన్ని అందించాయి. ఈవెంట్ ముఖ్యాంశాలు ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ ప్రోగ్రామ్స్ యుపిఎస్సి తయారీని ఇంటర్మీడియట్, డిగ్రీ కోర్సులతో సమకాలీకరించడంపై చర్చలు. నిపుణుల వ్యూహాలు మొదటి ప్రయత్నంలోనే యుపిఎస్సిపరీక్షలో ఉత్తీర్ణత సాధించడానికి ఆశావాదులకు సాధికారత కల్పించడం సమగ్ర మార్గదర్శకత్వం అగ్ర ర్యాంకులను పొందడానికి యుపిఎస్సి సిలబస్ లో ప్రావీణ్యం పొందడం ప్రత్యేక కార్యక్రమాలు ఇంటర్-ఐఎఎస్, డిగ్రీ-ఐఎఎస్ ద్వారా సమగ్ర తయారీ మెథడికల్ డీకోడింగ్ పీఎస్సీ సిలబస్ ను డీకోడ్ చేయడం ద్వారా బోధనా పద్ధతులను క్రమబద్ధీకరించడం. ప్రారంభ తయారీ పాఠశాల, ప్రారంభ కళాశాల సంవత్సరాల్లో బలమైన పునాదిని నిర్మించడంపై దృష్టి పెట్టండి. సమర్థవంతమైన అధ్యయన ప్రణాళిక సమగ్ర సిలబస్ కవరేజీని నిర్ధారించే సమగ్రమైన, సమర్థవంతమైన అధ్యయన ప్రణాళికలను రూపొందించడం. సరైన వనరులను ఎంచుకోవడం, పోటీతత్వం కోసం ఉత్తమ అధ్యయన సామగ్రిని ఎంచుకోవడం పై మార్గదర్శకత్వం. సమయ నిర్వహణ అధ్యయన షెడ్యూల్, వ్యక్తిగత జీవితాన్ని సమతుల్యం చేయడానికి చిట్కాలు ఒత్తిడి నిర్వహణ, మానసిక శ్రేయస్సును కొనసాగించడానికి, ప్రేరణగా ఉండటానికి పద్ధతులు. వ్యక్తిగత అవగాహనలు ఐఏఎస్ యొక్క అనుభవాలు,



అతని కెరీర్ నుండి పాఠాలు. క్యూ%&%ఎ సెషన్ వ్యక్తిగత సలహా కోసం నాయకులతో ప్రత్యక్ష పరస్పర చర్య శాస్త్రీయ ప్రగతిగరిష్ట అవగాహన, నిలుపుదల కోసం ఒక క్రమబద్ధమైన విధానం. స్ట్రక్చర్ కరికులం సివిల్ సర్వీసెస్ పరీక్షకు సంబంధించిన అన్ని అవసరమైన అంశాలను కవర్ చేయడం. మాడ్యులర్ పరీక్షలు వాస్తవ పరీక్ష నమూనా, కష్టం స్థాయిని ప్రతిబింబించేలా రూపొందించ బడింది, బలమైన ఆర్%&%డి మద్దతుతో హాజరైనవారు తమ కృతజ్ఞతలు, ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. వారి బోధనా టూల్కిట్ ను మెరుగు పరచడంలో యుపిఎస్సి కోచింగ్ లో సహకారం, వృత్తి పరమైన అభివృద్ధికి మార్గాలను తెరవడంలో వర్క్షాప్ పాత్రను ఎత్తిచూపారు. ఇంటరాక్టివ్ సెషన్లు, పాల్గొనే వారి నుండి స్పందన “వర్క్షాప్ అద్భుతంగా నిర్వహించబడింది. చాలా తెలివైనది ఐఏఎస్ అనుభవాలు స్ఫూర్తిదాయకంగా, చాలా సందర్భోచితంగా ఉన్నాయి అని అన్నారు. పాల్గొనేవారు చర్చించిన వ్యూహాలు, పద్ధతులు నిస్సందేహంగా మా విద్యార్థులకు వారి యుపిఎస్సి ప్రయాణంలో సహాయపడతాయి. నిజంగా ఇదో అద్భుతమైన అనుభవం..! పాల్గొనే నారాయణ ఐఏఎస్ అకాడమీ పాల్గొనేవారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తుంది, భారతదేశ పౌర సేవకుల తరువాతి తరాన్ని పెంపొందించడానికి భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను నిర్వహించడానికి ఎదురుచూస్తోంది.నారాయణ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలోఖమ్మంలో యుపిఎస్సి అవగాహన సదస్సు.

# పెనుబల్లి మండలం లో దొంగల బీభత్సం

పెనుబల్లి, జూన్ 17 (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల పరిధిలోని ముత్తగూడెం గ్రామ శివారు సీతారాంపురం లో శనివారం రాత్రి వేమిరెడ్డి ప్రతాపరెడ్డి ఇంట్లో దొంగతనం జరిగింది. ప్రతాపరెడ్డి కుటుంబ సమేతంగా తలుపుకి గడి పెట్టి బయట పడుకొని నిద్రిస్తుండగా గుర్తు తెలియని దొంగలు ఇంటిలోనికి ప్రవేశించి బీరువా పగలగొట్టి లాకర్ లో ఉన్న బంగారపు ఆభరణాలు సుమారు 12 తులాల బంగారం, 70,000 రూపాయలు నగదు దొంగిలించినారని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ కె. వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

